అభివృద్ధి నిరోధకులతో విరక్తి చెందే వైకాపాను వీడా: బాలశౌరి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, కోనేరుసెంటరు, న్యూస్‌టుడే: వైకాపాలో ఉన్న అభివృద్ధి నిరోధకుల తీరుతో తాను విరక్తి చెంది ఆ పార్టీని వీడినట్లు జనసేన, తెదేపా, భాజపా కూటమి మచిలీపట్నం లోక్‌సభ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి వెల్లడించారు. ప్రధానంగా స్థానిక ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) లాంటి వారు అడుగడుగునా అభివృద్ధికి అడ్డుపడ్డారన్నారు. ప్రజలకు అవసరమైన భవనాల విషయంలో అడ్డుపడి.. వైకాపా కార్యాలయాలను మాత్రం ప్రభుత్వ స్థలాల్లో ఆఘమేఘాల మీద నిర్మించేశారన్నారు. కేంద్రంతో పాటు అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న భాజపాకు దిల్లీలో కేవలం ఎకరం విస్తీర్ణంలోనే పార్టీ కార్యాలయం ఉంటే మచిలీపట్నంలో వైకాపాకు రెండు ఎకరాల్లో భవన నిర్మాణం ఎందుకంటూ బాలశౌరి నిలదీశారు. కూటమి లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి మచిలీపట్నం వచ్చిన ఆయన తెదేపా కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణను మర్యాదపూర్వకంగా ఆది వారం కలిశారు. బాలశౌరి మాట్లాడుతూ.. పదేళ్లు మచిలీపట్నం ఎంపీగా విశిష్ట సేవలు అందించిన కొనకళ్ల నారాయణ పొత్తు ధర్మంలో భాగంగా తాను పోటీ చేసే స్థానాన్ని పెద్ద మనసుతో త్యాగం చేసినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కూటమి అభ్యర్థిగా తన గెలుపునకు ఆయన పూర్తి సహకారం అందిస్తానంటూ చెప్పారన్నారు. గత అయిదేళ్లలో ఎంపీగా ఏనాడూ పేరు ప్రఖ్యాతుల కోసం తాను పాకులాడలేదని, కేవలం అభివృద్ధిపైనే దృష్టి సారించినట్టు తెలిపారు. మచిలీపట్నం వాసుల దశాబ్దాల పోర్టు కలను నెరవేర్చడానికి తాను చేసిన ప్రయత్నాలు ఇక్కడి వారందరికీ తెలుసని బాలశౌరి పేర్కొన్నారు. పోర్టు ఫైనాన్షియల్ క్లోజర్ రెండుసార్లు తిరస్కరణకు గురైతే.. తాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. మచిలీపట్నంలో వైద్య కళాశాల అవసరం గురించి ప్రభుత్వానికి లేఖ రాసిన తొలివ్యక్తిని తానేనన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పేరును వైద్య కళాశాలకు పెట్టాలంటూ తాను ప్రతిపాదిస్తే.. ఎమ్మెల్యే పేర్ని నాని అడ్డుపడ్డారన్నారు. ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన ఏర్పాటుకు స్థలం, రూ.40 కోట్ల నిధులు మంజూరైనా ఎమ్మెల్యే పేర్ని అడ్డుకున్న విషయం అందరికీ తెలుసన్నారు. ఎస్సీ వర్గాల కోసం, అంబేడ్కర్ భవనం అభివృద్ధి కోసం నిధులు మంజూరును అడ్డుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.

లోక్‌సభ అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కొనకళ్ల. పక్కనే నాయకులు

బ్రాయిలర్ ధరలు (కేజీలో కి రూ.లలో)

వెస్ట్‌కోబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -126 రిటైల్ ధర 148 చికెన్ విత్ స్కిన్ - 215, చికెన్ స్కిన్‌లెస్ - 244.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 244 చికెన్ స్కిన్‌లెస్ - 254.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 403 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.46/-.

వాలంటీర్ల కదలికలపై నిఘా

■ ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగుల సస్పెన్షన్ ■ నిష్పక్షపాతంగా కోడ్ అమలు ■ జిల్లా ఎన్నికల అధికారి డిల్లీరావు

ఈనాడు, అమరావతి, ఈనాడు డిజిటల్, అమరావతి

'ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొన్నా.. నేతలకు మద్దతుగా ప్రచారం చేసినా కఠిన చర్యలు ఉంటాయి. ఇప్పటికే జిల్లాలో ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగితో సహా అయిదుగురిని సస్పెండ్ చేశాం. పలువురు ఒప్పంద ఉద్యోగులను తొలగించాం. దీంతో ఉద్యోగుల్లో భయం పట్టుకుంది. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పటిష్ఠంగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లకు ఇంకా చాలా సమయం ఉంది. ప్రస్తుతం కోడ్ అమలుపైనే దృష్టి పెట్టాం. రాజకీయ పార్టీల ఉల్లంఘనలపై 12 కేసులు నమోదు చేశామని' జిల్లా ఎన్నికల అధికారి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన వెంటనే ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో జిల్లాలో ఎంసీసీ అమలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు గీత దాటకుండా నిఘా ఏర్పాటు చేశారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు రాజకీయ పార్టీలకు నేతలకు మద్దతు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనాడుతో ముఖాముఖి విశేషాలు ఆయన మాటల్లోనే.



ఏప్రిల్ 15 వరకు నమోదు

జిల్లాలో ఇప్పటివరకు 16.86 లక్షల ఓటర్లు ఉన్నారు. ఫారం-6 (ఓటు నమోదు) ద్వారా ఏప్రిల్ 15 వరకు వచ్చిన దరఖాస్తులను స్వీకరించి 25వ తేదీలోగా వాటిని పరిష్కరించి ఓటు హక్కు కల్పిస్తాం.

ఉద్యోగులపై కఠిన చర్యలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఒప్పంద ఉద్యోగులు, పొరుగు సేవల ఉద్యోగులు ఎవరైనా సరే ఎన్నికల ప్రచారంలో నేరుగా పాల్గొన్నట్లు తేలితే ఎంసీసీ ప్రకారం చర్యలు ఉంటాయి. జగ్గయ్యపేటలో ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని సస్పెండ్ చేశాం. జిల్లాలో అయిదుగురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు పడింది. విజయవాడలో ఆరుగురు ఒప్పంద ఉద్యోగులను సస్పెండ్ చేశాం. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వాలంటీర్లు సైతం దీని పరిధిలోకి వస్తారు. ప్రత్యేక యాప్‌లు, గ్రీవెన్స్ సెల్‌లు ఏర్పాటు చేశాం. వీటికి సమాచారం అందించవచ్చు. సీవిజిల్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు.

ప్రచార చిత్రాలు తొలగించాం

రాజకీయ పార్టీల ప్రచార చిత్రాలను 48 గంటల్లో చాలావరకు తొలగించాం. దీనికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. కొన్ని హోర్డింగులకు అనుమతులు తీసుకున్నారు. వాటిని సమానంగా విపక్ష లేకుండా అన్ని రాజకీయ పార్టీలకు అందిస్తున్నాం. దీనికి దరఖాస్తు చేయాల్సి ఉంది. ఇంటింటి ప్రచారానికి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు దీనిపై ఎలాంటి మినహాయింపు లేదు. రాజకీయ పార్టీలు నిబంధనలు ఉల్లంఘించడంపై మొత్తం 12 కేసులు పెట్టాం. తిరువూరు, పశ్చిమ, సెంట్రల్, తూర్పు, మైలవరంలో ఈ కేసులు నమోదయ్యాయి. ర్యాలీల్లో జెండాలు కట్టడం, బాణసంచా పేల్చడం నిషేధం. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం.

డబ్బు, మద్యం రవాణాపై నిఘా



తెలంగాణ సరిహద్దు, జిల్లా సరిహద్దుల్లో తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశాం. ప్రతి వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాం. ఇప్పటివరకు రూ.5కోట్ల నగదు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నాం. తెలంగాణ నుంచి వచ్చే ఎన్‌డీపీ మద్యం స్వాధీనం చేసుకున్నాం. వ్యక్తిగతంగా వెళ్లేవారు రూ.50వేలకు మించి నగదు కలిగి ఉండకూడదు. వాటికి బ్యాంకు నుంచి డ్రా చేసినట్లు చూపించాలి. లేనిపక్షంలో నల్లడబ్బుగా పరిగణిస్తాం. ధాన్యం విక్రయించే రైతులు వ్యాపారులు ఇచ్చిన చిట్టీలు, బిల్లు పట్టీ చూపిస్తే.. కమిటీ విచారణ చేసి రుజువని తేలితే పదిలేస్తుంది. ఆ ముసుగులో నల్ల డబ్బు రవాణా చేస్తే సహించం. అంతర్రాష్ట్ర తనిఖీ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ పెట్టాం. పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో పాటు సీఆర్‌పీఎఫ్ బలగాలను మోహరించాం. మద్యానికి సంబంధించి ఒక్క వ్యక్తి 3 సీసాలు మాత్రమే (ఎంత పరిమాణంలో ఉన్నా..) తీసుకెళ్లొచ్చు. అంతకంటే ఎక్కువ కలిగి ఉంటే సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంపై నిఘా ఏర్పాటు చేశాం. దీనిపై ప్రత్యేక కమిటీ ఉంది. వాలంటీర్ల గ్రూపుల్లో పలానా పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తే ఉల్లంఘన కిందకే వస్తుంది.

4 రకాల బృందాలు!

ఎంసీసీ అమలు కోసం నాలుగు రకాల బృందాలను ఏర్పాటు చేశాం. సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎంసీసీ టీంలు మండల స్థాయిలో జోనల్ స్థాయిలో ఏర్పాటు చేశాం. ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశాం. సరిహద్దు తనిఖీ కేంద్రాల వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేసి వాటిని అనుసంధానం చేశాం. కంట్రోల్ రూం నుంచి వీక్షించే అవకాశం ఉంటుంది. ప్రత్యేకంగా ఎస్ఎస్‌టీ బృందాలను ఏర్పాటు చేశాం. ప్రత్యేక వెబ్‌సైట్లు, వాట్సాప్, లాండ్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాం. ఎన్‌జీఎస్‌పీ (నేషనల్ గ్రీవెన్స్ సర్వీసు పోర్టల్)కు ఫిర్యాదు చేస్తే.. వాటిని సీఎంస్ ద్వారా ఆయా జిల్లాలకు పంపిస్తారు. సీఈఓ కార్యాలయం నుంచి మాకు అందుతాయి. టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ 1950కు ఫిర్యాదు చేయవచ్చు. జిల్లా స్థాయిలో వాట్సప్ నంబరు ల్యాండ్‌లైన్ ఇచ్చాం. ఇప్పటివరకు వాట్సాప్‌కు 15, లాండ్‌లైన్‌కు 15, సీ-విజిల్‌కు 225 ఫిర్యాదులు రాగా 156 ముఖ్యమైన ఫిర్యాదులుగా గుర్తించి పరిష్కరించాం. **ఎవరైనా ఎన్నికల కోడ్, అక్రమాలకు పాల్పడినట్లయితే.. 91549 70454 వాట్సాప్, 0866-2570051 ల్యాండ్‌లైన్ నంబర్లను సంప్రదించండి.**

పెనుగంచిప్రోలులో రెండో రోజూ ఉద్రిక్తత

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో శనివారం జరిగిన కత్తుల దాడి ఘటన ఉద్రిక్తత ఆదివారం కూడా కొనసాగింది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ కాలనీవాసులు శనివారం అర్ధరాత్రి వరకు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. పోలీసులు వారితో పలు దఫాలుగా చర్చలు జరిపి ఆందోళన విరమింపజేశారు. ఆదివారం ఉదయం కాలనీ వాసులు మళ్లీ రోడ్ల మీదకు రావడంతో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్‌కు పెద్దఎత్తున తరలివచ్చి ఆందోళన చేయగా.. వారిని సీఐ జానకీరామ్, ఎస్సై రాంబాబు సర్దిచెప్పి పంపారు. అయినా కాలనీలో, పలుచోట్ల ఉద్రిక్తత కొనసాగుతుండటంతో డీసీపీ శ్రీనివాసరావు స్వయంగా రంగంలోకి దిగి ఏసీపీ రవికిరణ్‌తో కలిసి వీధుల్లో తిరిగి పర్యవేక్షించారు. కేంద్ర పారామిలటరీ దళాలతో పోలీస్ అధికారులు ఎస్సీ, బీసీ కాలనీల్లో కవాతు నిర్వహించారు.

ఎస్సీ కాలనీలో సాయుధ బలగాలతో కవాతు చేస్తున్న డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ రవికిరణ్, సీఐ జానకీరామ్

దాడికి పాల్పడిన 9 మంది అరెస్టు

కత్తులతో దాడి కేసులో 9 మంది నిందితులపై హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్‌లో నందిగామ ఏసీపీ రవికిరణ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి కేసు వివరాలు వెల్లడించారు. ఇద్దరు యువకుల మధ్య తలెత్తిన వివాదం కత్తులతో దాడికి పురిగొల్పినట్లు చెప్పారు. దాడికి పాల్పడిన డి.యాదగిరి, ఎం.శ్రీకాంత్, జి.గోపి, బి.నరసింహారావు, జి.గణేష్, ఎం.శ్రీనివాసరావు, పి.రామ్‌ప్రసాద్, డి.ఉపేంద్ర, టి.చైతన్యలను ఆదివారం అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీఐ జానకీరామ్, ఎస్సై రాంబాబు పాల్గొన్నారు.

ఖండాంతరాలకు తెలుగు సాహితీ ఖ్యాతి

మాట్లాడుతున్న కిరణ్‌ప్రభ, వేదికపై కృష్ణకుమారి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 'విదేశాల్లో ఉంటూ.. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది తెలుగు వారికి తన టాక్ షోల ద్వారా స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి కిరణ్ ప్రభ. తెలుగు సాహిత్యానికి తన జీవితాన్ని అంకితం చేసిన వారిలో ఆయన ఒకరు' అని వక్తలు కొనియాడారు. విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాలులో దేవినేని సీతారావమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'కౌముది అంతర్జాల మాసపత్రిక సంపాదకులు, అమెరికాకు చెందిన కిరణ్‌ప్రభతో ఇష్టాగోష్ఠి, ఆత్మీయ సమావేశం' ఆదివారం జరిగింది. కిరణ్ మాట్లాడుతూ.. ఎంతో మంది తెలుగు మహనీయుల జీవిత చరిత్రలు, కవులు రాసిన తెలుగు పుస్తకాలకు తాను గాత్రం ఇచ్చి టాక్ షోలుగా చేశానన్నారు. 'వీటిని తెలుగు ప్రజలంతా ఎంతో ఆదరిస్తున్నారు. మహనీయుల జీవిత చరిత్రను పుస్తకాలు, ఆత్మకథలు, పాత పత్రికలు, వారి కుటుంబ సభ్యులు, ఊరి ప్రజల నుంచి సేకరించి అందరికీ తెలియజేస్తున్నాను. వారి ఆదర్శ జీవిత గాథలను నేటి తరానికి వివరిస్తున్నాను.' అని కిరణ్‌ప్రభ తెలిపారు. దేవినేని మధుసూదనరావు మాట్లాడుతూ.. 'పాతికేళ్లుగా అమెరికాలో ఉద్యోగం చేసుకుంటూ.. ఖాళీ సమయంలో టాక్ షోల ద్వారా మహనీయుల ఆదర్శ జీవితాలను తెలుగు ప్రజలకు అందిస్తున్నారు. కౌముది పత్రిక ద్వారా తెలుగు భాషకి జీవం పోస్తున్నారు. ఎందరో సాహితీవేత్తలను ప్రోత్సహిస్తూ.. తెలుగు ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేస్తున్నారు' అని కొనియాడారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రేడియో పూర్వ సంచాలకులు మంజులూరి కృష్ణకుమారి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దుర్గగుడిలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని దుర్గగుడి ఈవో రామారావు అన్నారు. ఇంద్రకీలాద్రిపై ఈవో కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఈవో రామారావు మాట్లాడుతూ అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులైన పార్కింగ్, తాగు నీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, కాళ్లు కాలకుండా కూలింగ్ పెయింట్, చలువ పందిళ్ల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈఈలు కోటేశ్వరరావు, రమాదేవి, ఏఈవోలు రమేష్, చంద్రశేఖర్, సుధారాణి, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు గడువు పెంపు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణకు ఏప్రిల్ 5వ తేదీ వరకు గడువు పెంచినట్లు గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయకర్త, మచిలీపట్నంలోని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పీవీఎస్ రాజేంద్రప్రసాదు ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8 తరగతులతోపాటు ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశాలు పొందేవారు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబరు 87126 25035లో సంప్రదించాలన్నారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

డి.నెం.27-10-1/1, మొదటి అంతస్తు, బ్లాక్ నెం.4, ఉమయా నివాస్, అట్వారత్తయ్య వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఫోన్ : 0866-2571320

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అవదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తులను **లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసుకున్నారు.

షెడ్యూల్ ఎ ఆస్తి దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలు అందరికీ ఒకే విధంగా కలదు.

షెడ్యూల్ ఎ : ఆం.ప్ర., ఇబ్రహీంపట్నం మండలం-521225, గుంటుపల్లి గ్రామపంచాయతీ, కాజీపేట రోడ్, టౌన్ సర్వే నెం.238/1, మసీదు వీధి, డాన్ బాస్కో స్కూల్ దగ్గర, 4767 చ.గ.లు లేదా 3986.166 చ.మీ.లు విస్తీర్ణం గల యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** పచపట్ల చంద్రశేఖర్ గారి ఆస్తి & రోడ్, **దక్షిణం :** మారుపూడి విష్ణువర్ధనరావు గారి ఆస్తి, **పడమర :** మారుపూడి సుధర్సన్ & కుమారుల ఆస్తి, **ఉత్తరం :** మారుపూడి అన్నపూర్ణ గారి ఆస్తి.

1) **ఋణగ్రహీత పేరు : శ్రీ ధరణికోట శ్రీనివాస రావు, లోన్ ఖాతా నెం : 7114000007337 (ఏరియా ఆఫీస్ : విజయవాడ), సంప్రదించవలసిన నెం.9951534212 & 8686123959.**
ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : షెడ్యూల్ బి : అంజన గ్రీన్ పార్క్ నందు, క్రింది అంతస్తు లోని 1207 చ.అ.లు (ప్లింత్ ఏరియా), 202 చ.అ.లు (కామన్ ఏరియా), మరియు 100 చ.అ.లు (కార్ పార్కింగ్)లతో కలిపి మొత్తం 1509 చ.అ.లు, అవిభాజ్యపు వాటా 65.03 చ.గ.లతో గల ఫ్లాటు నెం.111 నకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్ మరియు స్టెయిర్ కేస్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.
రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.4877/2019.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : లబ్ధిదారుని పేరు : ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ పేరు : యాక్సిస్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ కలెక్షన్ హబ్
ఖాతా నెంబరు : Account Number : HFLESVWVJ07337 IFSC CODE : UTIB0CCH274, Property Id : SVWVJ07337
రిజర్వు ధర : రూ.33,86,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.3,38,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2) **ఋణగ్రహీత పేరు : పఠాన్ సూరయ్య మరియు సహ-ఋణగ్రహీత : శ్రీ షేక్ మోబిన్ & లోన్ ఖాతా నెం : 7114000007748 (ఏరియా ఆఫీస్ : విజయవాడ), సంప్రదించవలసిన నెం.9951534212 & 8686123959.**
ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : షెడ్యూల్ బి : అంజన గ్రీన్ పార్క్ నందు, క్రింది అంతస్తు లోని 853 చ.అ.లు (ప్లింత్ ఏరియా), 113 చ.అ.లు (కామన్ ఏరియా), మరియు 100 చ.అ.లు (కార్ పార్కింగ్)లతో కలిపి మొత్తం 1066 చ.అ.లు, అవిభాజ్యపు వాటా 45.94 చ.గ.లతో గల ఫ్లాటు నెం.114 నకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.
రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1062/2020.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : లబ్ధిదారుని పేరు : ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ పేరు : యాక్సిస్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ కలెక్షన్ హబ్
ఖాతా నెంబరు : HFLESVWVJ07748 IFSC Code : UTIB0CCH274, Property Id : SVWVJ07748
రిజర్వు ధర : రూ.23,92,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,39,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

3) **ఋణగ్రహీత పేరు : శ్రీ జ్ఞానేశ్వర రావు రామేశ్వరపు & లోన్ ఖాతా నెం : 7114000007771 (ఏరియా ఆఫీస్ : విజయవాడ), సంప్రదించవలసిన నెం.9951534212 & 8686123959.**
ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : షెడ్యూల్ బి : అంజన గ్రీన్ పార్క్ నందు, 3వ అంతస్తు లోని 934 చ.అ.లు (ప్లింత్ ఏరియా), 134 చ.అ.లు (కామన్ ఏరియా), మరియు 100 చ.అ.లు (కార్ పార్కింగ్)లతో కలిపి మొత్తం 1168 చ.అ.లు, అవిభాజ్యపు వాటా 50.33తో గల ఫ్లాటు నెం.408 నకు **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1059/2020.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : లబ్ధిదారుని పేరు : ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ పేరు : యాక్సిస్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ కలెక్షన్ హబ్
ఖాతా నెంబరు : HFLESVWVJ07771 IFSC Code : UTIB0CCH274, Property Id : SVWVJ07771
రిజర్వు ధర : రూ.26,20,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,62,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

4) **ఋణగ్రహీత పేరు : శ్రీమతి షేక్ అజీజున్నీసా & లోన్ ఖాతా నెం : 720100001598 (ఏరియా ఆఫీస్ : విజయవాడ), సంప్రదించవలసిన నెం.9951534212 & 8686123959.**
ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : షెడ్యూల్ బి : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం మరియు యస్ఆర్ఓ, గుంటుపల్లి గ్రామపంచాయతీ, గుంటుపల్లి గ్రామం, సమీప డి.నెం.3-53, ఆర్.యస్.నెం.238/1 వద్ద అంజన గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు, క్రింది అంతస్తు లోని 884 చ.అ.లు (ప్లింత్ ఏరియా), 121 చ.అ.లు (కామన్ ఏరియా), మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చ.అ.లు (కార్ పార్కింగ్ నెం.48)లతో కలిపి మొత్తం 1105 చ.అ.లుతో, అవిభాజ్యపు వాటా 47.62 చ.గ.లుతో ఫ్లాటు నెం.116 నకు **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.4052/2020.
బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : లబ్ధిదారుని పేరు : ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్ పేరు : యాక్సిస్ బ్యాంక్ సెంట్రలైజ్డ్ కలెక్షన్ హబ్
ఖాతా నెంబరు : HFLESVWVJ01598 IFSC Code : UTIB0CCH274, Property Id : SVWVJ01598
రిజర్వు ధర : రూ.24,80,000/-, ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,48,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

5) **ఋణగ్రహీత పేరు : శ్రీ భాగ్యరాజు రాయల & లోన్ ఖాతా నెం : 711400007754 (ఏరియా ఆఫీస్ : విజయవాడ), సంప్రదించవలసిన నెం.9951534212 & 8686123959.**
ఆస్తి చిరునామా మరియు ఫ్లాట్ ప్రదేశము / భూమి యొక్క యు.డి.ఎస్ : షెడ్యూల్ ఎ : షెడ్యూల్ బి : అంజన గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు, 4వ అంతస్తు లోని 884 చ.అ.లు (ప్లింత్ ఏరియా), 121 చ.అ.లు (కామన్ ఏరియా), మరియు 100 చ.అ.లు (కార్ పార్కింగ్)లతో కలిపి మొత్తం 1105 చ.అ.లు, అవిభాజ్యపు వాటా 47.62 చ.గ.లతో గల ఫ్లాటు నెం.502 నకు **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై. రిజిష్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.1061/2020
**బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : లబ